మండల సమగ్రాభివృద్ధికి సహకరించాలి

• కోదాడ ఎంపీపీ రాణి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ మల్లెల రాణి

కోదాడ రూరల్, జనవరి 9 : మండల సమగ్రాభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఎంపీపీ మల్లెల రాణి అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించి మాట్లాడారు. గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై అధికారులు దృష్టి సారించాలన్నారు. అంతకు ముందు పలు అంశాలను సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. కూచిపూడి ఎంపీటీసీ శంకర్‌శెట్టి కోటేశ్వర్‌రావు మాట్లాడుతూ రైతు బంధు రాకపోవడంతో రైతులు పంట పెట్టుబడి కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి దాపురించిందని, ప్రభుత్వం వెంటనే రైతు బంధు డబ్బులు రైతుల ఖాతాల్లో వేయాలని కోరారు. అనంతరం వివిధ శాఖల అధికారులు తమ నివేదికను సభలో నివేదించారు. సమావేశంలో జడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి, ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీటీసీలు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

ఎంపీపీకి పలువురి శుభాకాంక్షలు

కోదాడ ఎంపీపీగా బాధ్యతలు చేపట్టిన మల్లెల రాణికి పలువురు ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. పుష్పగుచ్ఛాలు అందించి శాలువాతో సత్కరించారు. అభినందించిన వారిలో శెట్టి విజయభాస్కర్, దొంగల లక్ష్మీనారాయణ, అన్నెం అంజిరెడ్డి, వీరారెడ్డి, మల్లెల బ్రహ్మయ్య, అధికారులు ఉన్నారు.

మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్

చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి

• జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్

కోదాడ, జనవరి 9 : విద్యార్థులు చట్టాల గురించి తెలుసుకొని వాటిపై ఇతరులకు అవగాహన కల్పించాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి శ్యాంసుందర్, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి భవ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎస్ఆర్ఎం పాఠశాల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా కోదాడ కోర్టును సందర్శించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. కోర్టు విధులను, నేర విచారణ తీరును వివరించారు. కార్యక్రమంలో న్యాయవాదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఆర్టీసీ బస్‌పాస్‌ల పంపిణీ

బస్‌పాస్‌లు అందిస్తున్న మున్సిపల్ చైర్మన్ జయబాబు

నేరేడుచర్ల, జనవరి 9 : నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పాలకవీడు, గరిడేపల్లి, నేరేడుచర్ల మండలాల్లోని దివ్యాంగులకు బస్‌పాస్‌ల పంపిణీ కోసం మిర్యాలగూడ డిపో అధికారులు మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా 100 మంది దివ్యాంగులకు మున్సిపల్ చైర్మన్ జయబాబు, డిపో మేనేజర్ పాల్ బస్‌పాస్‌లు అందించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి, సభ్యులు నాగయ్య, సీతారాంరెడ్డి, శ్రీరాంరెడ్డి, క్రాంతికుమార్, రామస్వామి, సత్యనారాయణ, సూర్యనారాయణరెడ్డి, రమేశ్‌బాబు, రంగారెడ్డి, సైదులు ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

చివ్వెంల, జనవరి 9 : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని చైతన్య యువజన మండలి ఆధ్వర్యంలో మండలంలోని బండమీది చందుపట్ల గ్రామంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీలను గ్రామ పంచాయతీ సిబ్బంది నల్లగొండ వెంకన్న, కోడి ఉప్పలయ్య ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కోడి బండ్లయ్య, చైతన్య యువజన మండలి గౌరవాధ్యక్షుడు అనంతుల మధు, బాషిపంగు సునీల్, వాసు, సీతారామారావు, సురేశ్, నాగునాయక్, లక్ష్మణ్, శ్రవణ్ పాల్గొన్నారు.

ఇల్లు అమ్మనీయడం లేదని..

• భార్యతో బలవంతంగా గడ్డి మందు తాపించిన భర్త

• చికిత్స పొందుతూ మృతి

మద్దిరాల, జనవరి 9 : ఇల్లు అమ్మనీయడం లేదని భార్యతో బలవంతంగా గడ్డి మందు తాపించి భర్తే హత్య చేసిన ఘటన మంగళవారం ఉదయం మండల కేంద్రంలో వెలుగు చూసింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన కుంచం వెంకన్న, కళమ్మ దంపతులు మద్దిరాల ఎక్స్‌రోడ్డులో సొంతిల్లు నిర్మించుకొని నివాసముంటున్నారు. అయితే వారికున్న రెండు పోర్షన్లలో ఒక దానిని విక్రయించేందుకు సంతకం పెట్టాలని కుంచం వెంకన్న భార్యను కొంత కాలంగా వేధిస్తున్నాడు. అందుకు కళమ్మ నిరాకరించింది. ఈ విషయమై ఈ నెల 8న భార్యాభర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దాంతో వెంకన్న భార్యతో బలవంతంగా గడ్డిమందు తాపించాడు. కళమ్మ అరుపులు విని చుట్టుపక్కల వారు అక్కడికి వచ్చి ఆమెను చికిత్స నిమిత్తం సూర్యాపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ కళమ్మ మంగళవారం ఉదయం మృతి చెందింది. మృతురాలి కుమారుడు సింహాద్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ నాగయ్య తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★ప్రముఖ సంస్థ హాలియా నందు పని చేయుటకు పారిశుద్ధ్య కార్మికులు మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. హాలియా ప్రాంతం వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. Ph: 7675910480.
NT-319652

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount

నమస్తే తెలంగాణ
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059

భక్తిశ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు

• వేంకటేశ్వరస్వామికి మంగళ హారతులు

• ఆలయాల్లో భక్తుల రద్దీ

బొడ్రాయిబజార్, జనవరి 9 : సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వేంకటేశ్వరస్వామి దేవాలయంలో మంగళవారం ధనుర్మాసోత్సవాల్లో భాగంగా భక్తులు స్వామివారికి మంగళ నీరాజనాలు పలికారు. లక్ష ఒత్తులతో దీపారాధన చేశారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు సీహెచ్. వేణుగోపాలాచార్యులు, శ్రీహరి, సంకర్షణ, ఫణికుమారాచార్యులు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : సూర్యాపేటలో వేంకటేశ్వరుడికి మంగళ హారతులు పడుతున్న భక్తులు

అష్టదళ పాద పద్మారాధన

మేళ్లచెర్వు, జనవరి 9 : ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని భూనీలా సమేత వేంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారికి అష్టదళ పాద పద్మారాధన నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు విష్ణు సహస్రనామ పారాయణం, పంచామృత అభిషేకాలు, కుంకుమార్చనలు, సప్తహారతులు జరిపించారు. కార్యక్రమాలలో అర్చకులు సుదర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ, భానుకిరణ్‌శర్మ, వరప్రసాదాచార్యులు, శ్రీనివాసాచార్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

యోగానందుడికి విశేష పూజలు

అర్వపల్లి : మండలంలోని జాజిరెడ్డిగూడెంలోని యోగానంద లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో ధనుర్మాసోత్సవాల్లో భాగంగా మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడు పవన్‌కుమార్ స్వామి వారిని సింహాసనం మీద అధిష్టింపజేసి కుంకుమార్చనలు, మంగళ హారతులతో పూజలు చేశారు.

క్షేత్ర పాలకుడికి ఆకు పూజ

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని బూరుగడ్డలోగల ఆదివరహ లక్ష్మీనరసింహ వేణుగోపాల స్వామి ఆలయంలో మంగళవారం ధనుర్మాసం సందర్భంగా ఆలయ క్షేత్ర పాలకుడికి తమలపాకులతో పూజలు నిర్వహించారు. అనంతరం గోదాదేవికి అభిషేకం, అష్టోత్తర, శతనామామ పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ లక్ష్మణ్‌రావు, అర్చకులు హరీశ్‌కుమారాచార్యులు, మనోహరా చార్యులు, ఆలయ చైర్మన్ సైదులు, ధర్మకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగుతున్న ధనుర్మాసోత్సవాలు

గరిడేపల్లి : మండలంలోని పొనుగోడు గ్రామంలో గల రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, కల్మల్‌చెర్వులోని శ్రీదేవి భూదేవి సమేత వేంకటేశ్వర స్వామి ఆలయాల్లో మంగళవారం ధనుర్మాసోత్సవాలు కొనసాగాయి. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.

శాస్త్రోక్తంగా నృసింహుడి నిత్య కల్యాణం

మఠంపల్లి, జనవరి 9 : మండలంలోని మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి క్షేత్రంలో మంగళవారం స్వామివారి నిత్యకల్యాణాన్ని అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు చేసి, పట్టువస్త్రాలతో అలంకరించి కల్యాణతంతు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరి మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, ఈఓ సిరికొండ నవీన్, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

స్వామివారి నిత్యకల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

నేడు పలు గ్రామాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కోదాడ రూరల్, జనవరి 9: కోదాడ మండలంలోని తమ్మర, అల్వాలపురం, దోరకుంట, చిమిర్యాల, మంగలితండా, నల్లబండగూడెం, రెడ్లకుంట గ్రామాలకు బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాస్‌రావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతగిరి మండలం శాంతినగర్‌లోని 132 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతు పనులు జరుగుతున్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని, వ్యాపారస్తులు, పరిశ్రమల నిర్వాహకులు, ప్రజలు సహకరించాలని కోరారు.

నేడు ఆత్మకూర్.ఎస్ మండల సర్వసభ్య సమావేశం

ఆత్మకూర్.ఎస్, జనవరి 9 : మండల సర్వసభ్య సమావేశాన్ని బుధవారం మధ్యాహ్నం 2 గంటలకు ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీపీ మర్ల స్వర్ణలతా చంద్రారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ప్రజాప్రతినిధులతో పాటు వివిధ శాఖల అధికారులు సకాలంలో హాజరు కావాలని సూచించారు.

నేడు మేళ్లచెర్వులో కంటి వైద్యశిబిరం

మేళ్లచెర్వు, జనవరి 9 : విశ్రాంత ఉద్యోగుల సంఘం, శరత్ మ్యాక్సివిజన్ కంటి దవాఖాన ఖమ్మం వారి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలోని సంఘం భవనంలో ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించనున్నట్లు నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవకాశాన్ని విశ్రాంత ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జానకీనగర్ వాసికి డాక్టరేట్

భట్టు రాజేశ్

చిలుకూరు, జనవరి 9 : మండలంలోని జానకీనగర్ గ్రామానికి చెందిన భట్టు రాజేశ్ ఉస్మానియా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అందుకున్నాడు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ బయో టెక్నాలజీ విభాగంలో ''ఇండ్యూస్ ఈఎంఎస్ మ్యూటాజెనిక్ ఎఫెక్ట్ ఆన్ సీడ్, ఫీల్డ్ అండ్ యిల్డ్ కంట్రిబ్యూటింగ్ ట్రైట్స్ ఇన్ బ్లాక్ గ్రామ్'' అనే అంశంపై సూపర్‌వైజర్ డాక్టర్ విజయ్‌కుమార్ పర్యవేక్షణలో పరిశోధన చేసినందుకు గానూ ఉస్మానియా విశ్వవిద్యాలయం తనకు డాక్టరేట్ అందించినట్లు చెప్పారు. తాను పీహెచ్‌డీ పూర్తి చేసేందుకు సహకరించిన వారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న పెంచికల్‌దిన్నె మాజీ సర్పంచ్ క్రాంతికుమార్

పెంచికల్ దిన్నెకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని డీఎంకు వినతి

నేరేడుచర్ల, జనవరి 9 : మండలంలోని పెంచికల్‌దిన్నె గ్రామానికి ఆర్టీసీ బస్సు నడిపించాలని గ్రామ మాజీ సర్పంచ్ సుంకరి క్రాంతికుమార్ అధికారులను కోరారు. మంగళవారం నేరేడుచర్లకు వచ్చిన మిర్యాలగూడ డిపో మేనేజర్ బుల్లెద్దు పాల్‌కు మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబుతో కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో మిర్యాలగూడ నుంచి సూర్యాపేట వరకు పెంచికల్‌దిన్నె, కల్లూరు, ముకుందాపురం, దాచారం గ్రామాల మీదుగా ఆర్టీసీ బస్సు నడిచేదన్నారు. కొన్నేండ్లుగా బస్సు రాక పోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఆర్టీసీ బస్సును పునరుదర్ధరించాలని కోరారు.

జాన్‌పహాడ్ ఉర్సుకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

• అదనపు కలెక్టర్ ప్రియాంక

సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ ప్రియాంక

పాలకవీడు, జనవరి 9 : జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలకు వచ్చే భక్తులకు తగిన సౌకర్యాలు కల్పించాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రియాంక అధికారులను ఆదేశించారు. మంగళవారం జాన్‌పహాడ్ గ్రామంలో అధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ ఈ నెల 25 నుంచి ప్రారంభమయ్యే ఉర్సు ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలన్నారు. భక్తుల కోసం క్యూలైన్లు, పారిశుధ్యం, తాత్కాలిక స్నానపు గదులు, సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. తాగునీటి కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మిర్యాలగూడ, కోదాడ డిపోలనుంచి బస్సులు నడిపించాలని సూచించారు. అన్ని శాఖల సమన్వయంతో ఉత్సవాలను విజయవంతం చేయాలన్నారు. ఆర్డీఓ జగదీశ్వర్‌రెడ్డి, డీఎంహెచ్ఓ కోటాచలం, కోదాడ డీఎస్పీ ప్రకాశ్, హుజూర్‌నగర్ సీఐ రామలింగారెడ్డి, ఎంపీపీ గోపాల్, ఎంపీడీఓ వెంకటాచారి, తాసీల్దార్ శ్రీదేవి, సర్పంచ్ రూపావత్ గోరి, వక్ఫ్ బోర్డు ఇన్‌స్పెక్టర్ మహమూద్, ఎస్ఐ లింగయ్య, దక్కన్ సిమెంట్ సీజీఎం నాగమల్లేశ్వర్‌రావు పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. ఆరుగురు కూలీలకు గాయాలు

మునగాల, జనవరి 9 : కూలీలతో వెళ్తున్న ట్రాక్టర్ బోల్తా పడడంతో ఆరుగురికి గాయాలైన ఘటన మండలంలోని కలకోవ సమీపంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కలకోవ గ్రామానికి చెందిన 21 మంది మహిళలు జగన్నాథపురం గ్రామానికి మిరపకాయలు ఏరేందుకు కూలీలుగా వెళ్లారు. సాయంత్రం ట్రాక్టర్‌లో ఇంటికి వస్తుండగా.. మార్గమధ్యంలో ట్రాక్టర్ అదుపుతప్పి రోడ్డు పక్కకు వెళ్లి ట్రాక్టర్ బోల్తా పడింది. దాంతో ట్రాలీలో కూర్చున్న కూలీలు కింద పడిపోవడంతో గాయాలయ్యాయి. బచ్చలకూరి రేణుక, మందా హేమలత, సిరా శిరీషా, వీరమ్మ, కుడుముల సావిత్రమ్మ, మునగలేటి తిరుపమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని 108తో పాటు ప్రైవేటు వాహనాల ద్వారా సూర్యాపేట ఏరియా ఆస్పత్రికి తరలించారు. పోలీసులు వివరాలు సేకరించారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

సూర్యాపేట రూరల్, జనవరి 9 : మండలంలోని ఇమాంపేట ఆదర్శ పాఠశాలలో ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదలైనట్లు పాఠశాల ప్రిన్స్‌పాల్ బి.శంకర్‌నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12 నుంచి ఫిబ్రవరి 22 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, వారికి ఏప్రిల్ 7 ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 6వ తరగతిలో 100 సీట్లు, 7,8,9,10 తరగతుల్లో మిగిలిన సీట్లను భర్తీ చేయనున్నట్లు తెలిపారు.

అనంతారం మోడల్ స్కూల్లో..

తిరుమలగిరి : మండలంలోని అనంతారం మోడల్ స్కూల్‌లో 6 నుంచి 10వ తరగతిలో ఉన్న ఖాళీల్లో విద్యార్థుల భర్తీకి దరఖాస్తు చేసుకోవాలని పాఠశాల ప్రిన్స్‌పాల్ వేముల బాలరాజు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనరల్ విద్యార్థులు రూ. 200, బీసీ,ఎస్సీ, ఎస్టీ, వికలాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ .125 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

వాసవీక్లబ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న క్లబ్ బాధ్యులు

బొడ్రాయిబజార్, జనవరి 9 : వాసవీక్లబ్ సూర్యాపేట, సుధాకర్ విజన్ క్లబ్, వాసవీ వనిత వైభవలక్ష్మి, కేసీజీఎఫ్ సిల్వర్ స్టార్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సద్దుల చెరువు, మినీ ట్యాంక్‌బండ్ వద్ద సంక్రాంతి సంబురాలు నిర్వహించారు. మహిళలకు ముగ్గులు, వంటల పోటీలు, పతంగుల పోటీలను నిర్వహించారు. వాసవీక్లబ్ 104ఏ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాచర్ల కమలాకర్ విజేతలకు బహుమతులు అందించారు. న్యాయనిర్ణేతలుగా గుండా శ్రీదేవి, తోట కమల, మీలా వీరమణి, చల్లా లక్ష్మి, తెడ్ల పల్లవి, బిక్కుమళ్ల లక్ష్మి వ్యవహరించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు చల్లా లక్ష్మయ్య, సభ్యులు చిట్టిమెల్లి సంతోషి, భవాని, మొరిశెట్టి పద్మజ, తోట శ్యామ్‌ప్రసాద్, వెంపటి శబరీనాథ్, కలకోట లక్ష్మయ్య, మీలా వాసుదేవ్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలి

• నోడల్ అధికారి వస్రాంనాయక్

పెన్‌పహాడ్, జనవరి 9 : ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యేలా బోధించాలని నోడల్ అధికారి వస్రాంనాయక్ అన్నారు. ఎఫ్ఎల్ఎన్ మానిటరింగ్‌లో భాగంగా మండలంలోని ఎల్లప్పకుంటతండా, పెద్ద గారకుంటతండా, చిన్నగారకుంట, పెద్ద సీతారం, చిన్న సీతారాం, లాల్‌సింగ్‌తండా ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. విద్యార్థుల సామర్థ్యాలు, రికార్డులు, ఉపాధ్యాయుల బోధన విధానాన్ని పరిశీలించారు. ఎప్పటికప్పుడు టీఎల్ఎంతో పాఠ్యాంశాలను బోధించాలని సూచించారు. కార్యక్రమములో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు సంధ్యాల వినోద్, రాంజీ, రమేశ్, వాణి, చంద్రశేఖర్, శ్రీకాంత్, శైలజ, బ్రహ్మచారి, గవాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

నేరేడుచర్ల, జనవరి 9 : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం కింద 2022-2023లో చేపట్టిన పనులపై మంగళవారం మండలంలోని రోళ్లవారిగూడెం, బోడల్‌దిన్న, మేడారం, పుల్లంబండ తండాలో సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పలు రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచులు హుస్సేన్, మనోజ్, స్వాతి, తనిఖీ బృందం సభ్యులు రమేశ్, టెక్నికల్ అసిస్టెంట్లు వేణుగోపాల్, సతీశ్‌రెడ్డి, డీఆర్పీలు పాల్గొన్నారు.

కాంతారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నాగార్జున్‌రెడ్డి

ఉప్పల కాంతారెడ్డి జీవితం ఆదర్శనీయం

• సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

బొడ్రాయిబజార్, జనవరి 9 : సీపీఎం సీనియర్ నాయకుడు ఉప్పల కాంతారెడ్డి జీవితం ఆదర్శనీయమని పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి అన్నారు. మంగళవారం కాంతారెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎంవీఎన్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, కోట గోపి, జిల్లా కమిటీ సభ్యులు ఎల్గూరి గోవింద్, నరసింహారావు, రవి, చినపంగ నర్సయ్య, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు ముల్కలపల్లి రాములు, మామిడి సుందరయ్య, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మునగాల : స్థానిక సీపీఎం కార్యాలయంలో నిర్వహించిన కాంతారెడ్డి ప్రథమ వర్ధంతి సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేదరమెట్ల వెంకటేశ్వర్‌రావు, పార్టీ నాయకుడు దేవరం వెంకటరెడ్డి, కౌలుదారుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యుడు షేక్ సైదా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యుడు ఆరె రామకృష్ణారెడ్డి, గడ్డం వినోద్, కిన్నెర వెంకయ్య, దేవరం శ్రీనివాస్, శ్యాంసుందర్‌రెడ్డి, పిచ్చమ్మ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పరామర్శ

చివ్వెంల, జనవరి 9 : మండలంలోని వల్లభాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కుమ్మరికుంట్ల లింగయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని మంగళవారం పార్టీ మండల ప్రచార కార్యదర్శి పర్వతం తిరుపయ్య పరామర్శించారు. రూ.5 వేల ఆర్థిక సాయం అందించారు. కార్యక్రమంలో కుంభం జగన్నాథం, లింగయ్య, నాశబోయిన సైదులు, సుధాకర్, నాగయ్య, నారాయణ పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తుల ఆన్‌లైన్ పక్కాగా నిర్వహించాలి

సూర్యాపేట రూరల్/నేరేడుచర్ల, జనవరి 9 : ప్రజాపాలన గ్రామ సభల్లో ప్రజల నుంచి వచ్చిన దరఖాస్తుల ఆన్‌లైన్‌ను పక్కాగా చేపట్టాలని రాష్ట్ర ప్రత్యేకాధికారి పి. శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీనివాస్‌రావు ఆదేశించారు. మంగళవారం నేరేడుచర్ల మున్సిపాలిటీలో రాష్ట్ర ప్రత్యేకాధికారి శ్రీనివాస్, సూర్యాపేట మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ దరఖాస్తుల ఆన్‌లైన్ ప్రక్రియను పరిశీలించి మాట్లాడారు. దరఖాస్తుల్లోని వివరాలను తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలన్నారు. ఆయన వెంట ఎంపీఓ పరాంకుశరావు, అధికారులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ మునగాల మండల కమిటీ ఎన్నిక

మునగాల, జనవరి 9 : మండలంలోని బరాఖత్‌గూడెంలో మంగళవారం నిర్వహించిన ఎమ్మార్పీఎస్ కార్యాకర్తల సమావేశంలో సంఘం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నూకపంగు రాంబాబుతో పాటు సభ్యులను ఎన్నుకున్నారు. వారికి ఎమ్మార్పీస్ నియోజకవర్గ ఇన్‌చార్జి చింతాబాబు మాదిగ ఉత్తర్వులు అందించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లెటి లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కనుక జానయ్య, నాయకులు నాగయ్య, మారయ్య, గోపయ్య, వినయ్ పాల్గొన్నారు.

మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి


వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అశ్రితారెడ్డి

నూతనకల్; జనవరి 9 : మహిళలు ఆరోగ్యంపై తగిన శ్రద్ధ వహించాలని మండల వైద్యాధికారి అశ్రితారెడ్డి సూచించారు. ఆరోగ్య మహిళ కార్యక్రంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో నిర్వహించిన హెల్త్‌క్యాంప్‌లో ఆమె పాల్గొని మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. 22 మంది మహిళల నుంచి రక్త నమూనాలను సేకరించి పరీక్షలు చేశామని, అనుమానం ఉన్న 16 మందికి చెందిన రక్త శ్యాంపిల్స్‌ను జిల్లా కేంద్రంలోని టీ హబ్‌కు పంపించినట్లు చెప్పారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది తారమ్మ, వెంకట్‌రెడ్డి, ఆనంద్, సీతారాంరెడ్డి ఉన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : ఎస్ఐ సైదులుగౌడ్

క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎస్ఐ సైదులుగౌడ్

నాగారం, జనవరి 9 : యువత క్రీడల్లో రాణించడం ద్వారా ఉన్నత స్థానానికి ఎదుగ వచ్చని నాగారం ఎస్ఐ ఎర్ర సైదులు గౌడ్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలోని ఈటూరు గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నియోజకవర్గస్థాయి క్రీడా పోటీలను మంగళవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువతకు క్రికెట్, వాలీబాల్, కబడ్డీ క్రీడలను నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పేరాల సరితాయాదగిరి, కూరం వెంకన్న, యాల బాబు, చిప్పలపల్లి ఉపేందర్, బొట్టు సురేశ్, సంఘం నాయకులు వంగూరి సందీప, గనేశ్, సుధాకర్, గోపి, అనిల్, ఉదయ్‌కిరణ్ పాల్గొన్నారు.

బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం

• పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి రేణుక

బొడ్రాయిబజార్, జనవరి 9 : బిల్కిస్ బానో కేసులో సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక అన్నారు. మంగళవారం సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ కేసులో దోషులుగా ఉన్న 11 మందికి మహారాష్ట్ర హైకోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించినప్పటికీ వారిని కాపాడడంలో గుజరాత్‌లోని బీజేపీ ప్రభుత్వంతో పాటు కేంద్ర హోంశాఖ సహకరించిందన్నారు. నేరస్తుల విడుదలను తప్పుబడుతూ వారికి శిక్ష విధించాలని తాజాగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం హర్షణీయమని ఆమె పేర్కొన్నారు. సమావేశంలో సంఘం సభ్యులు పద్మ, రమణ, రాధ, మీనాక్షి, తులసి, పద్మ, గౌరమ్మ పాల్గొన్నారు.